www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
ప్రజా
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
30-01-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 199 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS



డా॥ కాచం సత్యనారాయణ
CMD

# విచారణకు హాజరు కాలేను

- అనారోగ్యం కారణంగా ప్రస్తుత శారీరక స్థితి సహకరించడం లేదు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు..
- సమయం కావాలన్న బీఆర్ఎస్ అధినేత!
- ఇప్పటికే విచారణకు హాజరైన కేటీఆర్, హరీశ్ రావు,సంతోశ్ రావు



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ముంగిటకు చేరింది. ఈ కేసులో లోతైన విచారణ జరుపుతున్న ప్రత్యేక విచారణ బృందం , తాజాగా కేసీఆర్‌కు అధికారికంగా నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, సొంత పార్టీ నేతల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే ఆరోపణలపై సిట్ ఇప్పటికే పలువురు ఉన్నత స్థాయి పోలీసు అధికారులను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ అధికారుల విచారణలో వెల్లడైన కీలక సమాచారం ఆధారంగానే ఇప్పుడు కేసీఆర్‌కు నోటీసులు పంపినట్లు సమాచారం. అయితే..., మిగతా2లో...

# ఈ బడ్జెట్ దేశ భవిష్యత్తుకు దిక్సూచి

- సామాన్యుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది
- అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఎదిగేందుకు పునాదులు వేస్తుంది
- 'వికసిత్ భారత్' లక్ష్యానికి ఈ 25 ఏళ్లు కీలకం
- నిర్మలమ్మ అరుదైన రికార్డుపై ప్రధాని మోదీ ప్రశంసలు

2



## ద్రవ్యోల్బణంతో ఆందోళన లేదు

- 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవుతుందని అంచనా
- వచ్చే ఏడాది వృద్ధి రేటు 6.8-7.2% ఉండే అవకాశం
- వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయరంగం కీలకపాత్ర
- తయారీ రంగంలోనూ భారత్ గ్లోబల్ హబ్‌గా మారుతోంది
- దేశానికి భరోసాగా 701 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయి విదేశీ మారక నిల్వలు
- కొత్త ఎగుమతి అవకాశాలను కల్పిస్తోన్న భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్
- ఏఐ టెక్నాలజీలో సామాన్యుడి భాగస్వామ్యం పెరగడం శుభసూచకం

2



ఇది ముమ్మాటికీ..
## రాజకీయ కక్ష సాధింపే..!

- ఏ విచారణకైనా తాము సిద్ధం
- నోటీసులకు తాము భయపడే ప్రసక్తే లేదు..
- కేసీఆర్‌కు సిట్ నోటీసులపై కేటీఆర్ ఫైర్

2





3

జనగణనలో ఓబీసీ, ఈబీసీలను
# ప్రత్యేకంగా లెక్కించాలి

- సెన్సస్ డాక్యుమెంట్‌లో ఓబీసీ కేటగిరి చేర్చే వరకు ఉద్యమిస్తాం
- బీజేపీ కులగణన విషయంలో ఇచ్చిన మాట తప్పినట్లు స్పష్టంగా తెలుస్తోంది
- ఓబీసీ లేకుండా కులం అనే కాలం మాత్రమే డాక్యుమెంట్‌లో పెట్టారు

- ఈ ఏడాది లో మనం పోరాటం చేస్తేనే ఓబీసీ, బీసీ, ఈబీసీ కాలం యాడ్ అవుతుంది
- లేకపోతే మరో పదేళ్లు మనకు సర్టిఫికెట్లు రావు
- ఇది ఒక్కరి మీద కాదు అందరి మీద జరుగుతున్న కుట్ర
- ఈ విషయాన్ని గ్రహించి జాగృతి తరపున ప్రజలను జాగృతం చేస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేసీఆర్‌కు నోటీసులు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- జనగణన, కులగణనలలో 33 అంశాలలో సబ్ క్యాస్ట్ చేర్చాలి
- వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలి
- ఈ డబ్ల్యూఎస్‌లో వర్గీకరణ చేయాలి
- వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తా

కులగణన విషయంలో కేంద్రంలోని బీజేపీ దేశ ప్రజలను మోసం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. త్వరలో జరగబోయే సెన్సస్ డాక్యుమెంట్‌లో గతంలో ఉన్న మాదిరిగానే ఎస్సీ, ఎస్టీ కేటగిరి పెట్టి ఓబీసీ, ఇతర కులాలను ఇతరులు అని పేర్కొంటున్నారని విమర్శించారు. దీని వల్ల కులం దాని కింద ఉండే ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లో జాతీయ జన గణనలో కులగణన పై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇచ్చారని ఆరోపించారు.

## పరిశుభ్రమైన గాలితోనే నిజమైన అభివృద్ధి

- రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్నికల్పించేందుకు కృషి
- దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- హైదరాబాద్ ఐటీ, లైఫ్ సైన్సెస్, తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగింది
- సుస్థిర అభివృద్ధి ద్వారా మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధే లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2

## మహా ఘట్టం ఆవిష్కృతం

- భారీ భద్రత నడుమ గద్దెపైకి సమ్మక్క తల్లి ఆగమనం
- ఇప్పటికే గద్దెపైకి చేరిన సారలమ్మ
- భక్త జనసంద్రంగా మారిన మేడారం
- ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా తరలొచ్చిన భక్తులు



2

# వైశ్యులను విస్మరిస్తే ఆ పార్టీలకు పతనం తప్పదు

- మున్సిపల్ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలి
- గత మూడు అసెంబ్లీ , జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో వైశ్యులకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్
- ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. రెండు లక్షల నిధులు కూడా ఇవ్వలేదు
- వైశ్యులకు ఏ పార్టీ టికెట్ కేటాయించినా పార్టీలకతీతంగా గెలిపించుకుంటాం
- డా .కాచం సత్యనారాయణ గుప్తా




**విశ్వంభర, హైదరాబాద్ :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైశ్యులకు జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ డా . కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. గురువారము సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన మున్సిపల్ ఎన్నికల్లో వైశ్యుల వాటాకై నిర్వహించిన మీడియా సమావేశంలో కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ పేరుకే అగ్రవర్ణాలమని రాజకీయంగా అస్పృశ్యులమని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వైశ్యుల జనాభా ప్రకారం ఐదు శాతం సీట్లు కేటాయించాలని అన్నారు. సీట్లు కేటాయించని పార్టీలను రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ 11 మున్సిపల్ చైర్మన్ లను, 7 కార్పొరేషన్ చైర్మన్ లను కేటాయించి సముచిత గౌరవం కల్పించిందని గుర్తు చేశారు. 2014, 18, 23 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చట్టసభలలో ఒక్క సీటు కూడా కేటాయించలేదని, గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కార్పొరేటర్ గా కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండు లక్షలు నిధులు కూడా కేటాయించలేదని అన్నారు. ఏ విధంగా చూసినా కాంగ్రెస్ పార్టీ వైశ్యులను విస్మరిస్తూ, మోసం చేస్తూ వస్తుందని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లోనైనా ఆ పార్టీ 11 మున్సిపల్ చైర్మన్ లు, 2 మేయర్ పదవులు తగ్గకుండా చూడాలని అన్నారు. వైశ్యులకు ఏ పార్టీ టికెట్ కేటాయించిన వైశ్య వికాస వేదిక ద్వారా ఆయా పార్టీల అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల కూడా లెటర్ రాయడం జరిగిందని, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం, బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు లను కలిసి మున్సిపల్ ఎన్నికల్లో వైశ్యులకు టికెట్లు కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగినన్ని టికెట్లు కేటాయించకుంటే రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. అప్పటికి కూడా పార్టీలకు కనువిప్పు కలగకుంటే హైదరాబాద్ మహానగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి విస్మరించిన పార్టీలను బొంద పెట్టేందుకు కూడా వెనకాడబోం అని, ఆపార్టీలకు పతనం హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ లో కూడా వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ట్రస్టు సభ్యులు కొత్త రవి, కోడుమూరి దయాకర్, కూర రమేష్, సముద్రాల నిఖిల్, విద్యావంతుల వేదిక నాయకులు బుద్ధ ప్రవీణ్, టిఆర్ఎస్ నాయకులు బిల్దే నరసింహ గుప్తా, శ్రీనివాస్, రమణ, ఇనుగుర్తి రమేష్, జయారపూ రవీందర్, ఆంజనేయులు, పోలిశెట్టి శ్రీనివాస్, గజవాడ సతీష్, బొక్క మనోహర్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ అత్యంత ప్రమాదకరమైన డ్యామ్

- నిర్మాణంలో తీవ్రమైన లోపాలను గుర్తించిన కేంద్ర నిపుణుల బృందం
- లోపాలను తక్షణమే సరిదిద్దకపోతే పెను ప్రమాదం సంభవించే అవకాశం
- కేంద్రం స్పష్టమైన హెచ్చరికలు జారీ

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ భద్రత ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి 'రెడ్ అలర్ట్' జారీ చేయడమే కాకుండా, దీనిని కేటగిరీ.. మిగతా2లో...

